గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఉజ్జల్ భుయాన్ గారు

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ N. తుకారాంజీ గారు

రిట్ పిటిషన్ నం.13264 / 2019

ఆదేశం: (గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఉజ్జల్ భుయాన్ గారి వారిగా)

పిటిషనర్ తరపున న్యాయవాది శ్రీ G. నరేంద్ర చెట్టి గారి తరపున శ్రీ దీపక్ చోప్రా, వాదనలు వినిపించారు; ప్రతివాది నెం.1 తరపున హాజరైన భారత ప్రభుత్వ డిప్యూటీ సోలిసిటర్ జనరల్ శ్రీ గాడి ప్రవీణ్ కుమార్ తరపున న్యాయవాది శ్రీ B. ముఖర్జీ వాదనలు వినిపించారు;మరియు ప్రతివాదులు నెం.2 మరియు 3 తరపున ఆదాయపు పన్ను శాఖ స్థాయి న్యాయవాది శ్రీ J.V. ప్రసాద్ వాదనలు వినిపించారు.

2. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద ఈ పిటిషన్ను దాఖలు చేయడం ద్వారా, పిటిషనర్ తాను ఎదుర్కొన్న హైదరాబాద్‌లోని ఆదాయపు పన్ను ప్రిన్సిపల్ కమిషనర్-6 (అంటే, ప్రతివాది నెం.3), ఆదాయపు పన్ను చట్టం, 1961 (తదుపరి 'చట్టం' అని పేర్కొనబడుతుంది) యొక్క సెక్షన్ 264 కింద, 28.03.2019 తేదీన జారీ చేసిన ఉత్తర్వుల, చట్టబద్ధత మరియు న్యాయబద్ధతను ప్రశ్నించారు. అంతేగాక, పిటిషనర్ ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80-IA కింద పిటిషనర్ కోరిన మినహాయింపును తిరిగి పరిగణనలోకి తీసుకోవాలని సంబంధిత ప్రతివాదిని ఆదేశించమని కూడా కోరుతున్నారు.

3. మా ముందు ఉన్న పిటిషనర్ ఒక సంయుక్త సంస్త మరియు చట్టం ప్రకారం సంయుక్త సంస్త హోదాలోని ఒక మదింపుదారు కూడా కావడం జరుగుతోంది. ఆ ఉమ్మడి సంస్త రెండు కంపెనీలు అయిన మెసర్స్ టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ మరియు ఆల్డెసా కన్స్ట్రక్సియన్స్, S.A. మధ్య వ్యాపారం, డబుల్ లైన్ రైల్వే ట్రాకులు, వంతెనలు, నిర్మాణాలు మొదలైన వాటికి సంబంధించిన సివిల్ నిర్మాణాలు మరియు ట్రాక్ పనుల రూపకల్పన మరియు నిర్మాణం కోసం ఉమ్మడి వ్యాపారం భాగస్వామ్య సంస్థ గా ఏర్పాటైంది. 2014–15 ఆర్థిక సంవత్సరానికి గాను, పిటిషనర్, 24.11.2014 తేదీ తన ఆదాయ పన్ను రిటర్న్‌ను దాఖలు చేసి, మొత్తం ఆదాయాన్ని రూ.15,18,42,010.00గా ప్రకటించారు. చట్టంలోని సెక్షన్ 143(3) ప్రకారం 28.12.2016 తేదీన జారీ చేసిన అసెస్మెంట్ ఆర్డర్ ద్వారా, 2వ

ప్రతివాది (అసెసింగ్ అధికారి) పిటిషనర్ యొక్క మొత్తం ఆదాయాన్ని రూ. 15, 18, 42, 010.00 గా నిర్ధారించారు.

4. 01.02.2018 తేదీన, పిటిషనర్3 వ ప్రతివాది ముందు చట్టంలోని సెక్షన్ 264 ప్రకారం మూల్యాంకన ఉత్తర్వును పునఃపరిశీలించమని ఒక దరఖాస్తు సమర్పించారు. అందులో, మదింపుదారు తన వ్యాపార కార్యకలాపాలను 2013–14 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించినట్లు తెలియజేశారు. అందువల్ల, 2014–15 అసెస్మెంట్ సంవత్సరం మొదటి ఆర్థిక సంవత్సరం అవుతుంది. మదింపుదారు తనకు ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80-IA ప్రకారం తగ్గింపు పొందే అర్హత ఉన్నదని తెలిపారు. అయితే, అది ఒక నిజాయితీతో కూడిన లోపం కారణంగా,ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసే సమయంలోనైనా లేదా అసెస్మెంట్ ప్రక్రియలోనైనా ఆ తగ్గింపు కోసం అభ్యర్థన చేయడం జరగలేదు. ఆ నేపథ్యంలో, సెక్షన్ 264 కింద 3వ ప్రతివాది సమీక్ష అభ్యర్థనతో కూడిన దరఖాస్తు సమర్పించారు. పిటిషనర్ ఆ దరఖాస్తును 52 రోజులు ఆలస్యమైందనిపేర్కొని, ఆలస్యాన్ని క్షమించాలని కూడా కోరారు.

5. 28.03.2019 తేదీన జారీ చేసిన ఉత్తర్వులో, 3వ ప్రతివాది ఆలస్యాన్ని క్షమించి, కేసును పునఃపరిశీలన కోసం స్వీకరించారు. చట్టంలోని సెక్షన్ 80-IA(1) మరియు (2)కు సంబంధించి సూచనలిచ్చిన తర్వాత, 3వ ప్రతివాది ఆ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు — మదింపుదారుడు తగిన తగ్గింపు కోసం అభ్యర్థన చేసేందుకు ఎలాంటి ఎంపిక చేయకుండా ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేశారని పేర్కొన్నారు. అంతేగాక, తదుపరి అసెస్మెంట్ సంవత్సరమైన 2015–16లో కూడా, పిటిషనర్ అసెసింగ్ అధికారికి ఈ తగ్గింపు కోసం అభ్యర్థన చేయలేదని గుర్తించారు.3వ ప్రతివాది అభిప్రాయం ప్రకారం, పిటిషనర్ విచక్షణతో 80-IA సెక్షన్ ప్రకారం తగ్గింపు అభ్యర్థన చేయకూడదని నిర్ణయించుకొని. అందువల్ల, ఆయన చట్టంలోని సెక్షన్ 264 ప్రకారం అసెస్సింగ్ అధికారికి సంబంధించిన నిర్ణయంలో జోక్యం చేసుకోవడాన్ని నిరాకరించారు.

6. ఆ పరిణామాలతో అసంతృప్తిగా ఉన్న పిటిషనర్, పై పేర్కొన్న ఉపశమనాన్ని పొందేందుకు ఈ రిట్ పిటిషన్ను దాఖలు చేశారు.

7. ప్రతివాది నెం.3, 28.03.2019 తేదీన తీసుకున్న నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. దాని ప్రతిగా, పిటిషనర్ ప్రత్యుత్తర అఫిడవిట్ను దాఖలు చేశారు.

8.	ఈరోజు విచారణ సందర్భంగా, పిటిషనర్ తరపు న్యాయవాది, చట్టము లోని సెక్షన్ 264 కింద పిటిషనర్ దాఖలు చేసిన దరఖాస్తుతో పాటు పిటిషనర్ యొక్క పునర్విమర్శ దరఖాస్తును కొట్టివేస్తూ 3వ ప్రతివాది జారీ చేసిన ఉత్తర్వులపై కోర్టు దృష్టిని ఆకర్షించారు.అయన వాదన ఏమిటంటే —— 3వ ప్రతివాది పిటిషనర్ దరఖాస్తును తిరస్కరించడం సమంజసం కాదని, దానిని మెరిట్ పరంగా (on merit) పరిశీలించి, సెక్షన్ 80-IA ప్రకారం పిటిషనర్ హక్కును పరిగణనలోకి తీసుకోవాల్సి ఉండిందని పేర్కొన్నారు. ఆ విధంగా తిరస్కరించడం వలన పిటిషనర్‌కు నష్టమైంది, అది సవరించాల్సిన విషయం అని వాదించారు.

9.	పిటిషనర్ తరపు న్యాయవాది, తన వాదనల కోసం ఆధారంగా పలు న్యాయ తీర్పులుకలిగిన ఒక సంకలనాన్ని కోర్టు ముందుంచారు. ప్రత్యేకంగా, బాంబే హైకోర్టు లోని గీకే సెక్యూరిటీ సర్వీసెస్ (పి.) లిమిటెడ్.వర్సెస్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ అనే కేసులో తీర్పును సూచించారు, ముఖ్యంగాపేరా నంబర్లు 5, 6, 9 మరియు 10 ను ప్రస్తావించారు.

10.	మరోవైపు, ఆదాయపు పన్ను శాఖ స్థాయి న్యాయవాది శ్రీJ.V. ప్రసాద్ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్న వాదనలను ప్రస్తావిస్తూ, చట్టంలోని సెక్షన్ 264 గురించి కూడా ఉల్లేఖించారు.ఆయన వాదన ఏమిటంటే ——సెక్షన్ 264 ప్రకారం, 3వ ప్రతివాది మూల్యాంకన ఉత్తర్వు గడువులను మించుకుని చర్యలు తీసుకోలేరు. ఎందుకంటే, పిటిషనర్ తన అసలు ఆదాయపు పన్ను రిటర్న్ లో లేదా సవరించిన ఆదాయ రిటర్న్ దాఖలు చేయడం ద్వారా తగ్గింపు అభ్యర్థన ప్రస్తావించలేదు. అందువల్ల, ఇప్పుడు రివిజన్ దరఖాస్తులో ఆ అభ్యర్థన ప్రస్తావించడం కు పిటిషనర్ ను అనుమతించదగినది కాదని ఆయన వాదించారు.

11.	న్యాయవాది, గొయెట్జ్ (ఇండియా) లిమిటెడ్ వర్సెస్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ అనే సుప్రీం కోర్టు తీర్పును ప్రస్తావిస్తూ, తన వాదనకు మద్దతు ఇచ్చారు.ఆ తీర్పులో, అసెస్సింగ్ అధికారిని దాటుకుని, నేరుగా కమిషనర్ ఎదుట కొత్తగా అభ్యర్థన చేయడం చట్టబద్ధం కాదనిస్పష్టంగా పేర్కొనబడిందని తెలియజేశారు —— అంటే, చట్టంలోని సెక్షన్ 264 కింద తొలిసారి ఒక కొత్త అంశాన్ని తీసుకురావడం సాధ్యపడదని ఆయన అభిప్రాయం.

12.	కానీ, తన ప్రత్యుత్తరంలో, శ్రీ చోప్రా, పిటిషనర్ తరపు న్యాయవాది, గొయెట్జ్ (ఇండియా) లిమిటెడ్ (పైన సూచించబడిన)సుప్రీం కోర్టు తీర్పును స్పష్టంగా. ఆ తీర్పు ఆదాయపు పన్ను అపీలేట్ ట్రిబ్యునల్

యొక్క అపీలేట్ శక్తిని సెక్షన్ 254 కింద పరిశీలిస్తూ ఇవ్వబడింది మరియు అది సెక్షన్ 264 కింద కమిషనర్ యొక్కపునఃపరిశీలన అధికారంతో వ్యవహరించదు అని విభేదించవచ్చని వాదించారు.

13. పార్టీల తరపున న్యాయవాదుల వాదనలను కోర్టు సరైన విధంగా పరిగణనలోకి తీసుకుంది.

14. వాస్తవాలు చాలా సన్నిహిత పరిధిలో ఉన్నాయని కోర్టు గుర్తించింది. 2014–15 అసెస్మెంట్ సంవత్సరం కోసం దాఖలు చేసిన ఆదాయపు పన్ను రిటర్న్ లోనూ, అసెస్మెంట్ ప్రక్రియలోనూ, పిటిషనరు, సెక్షన్ 80-IA కింద తగ్గింపు కోసం,ఎటువంటి అభ్యర్థన కూడా చేయలేదు. 3వ ప్రతివాదికి, రివిజన్ దరఖాస్తు దాఖలు చేయడం ద్వారా పిటిషనర్, ఆ అభ్యర్థన చేయకపోవడాన్ని,అనివార్యమైన పొరపాటు మరియు నిజయితీ గల తప్పుగా పేర్కొనమని సూచించారు. కమిషనర్, చర్చించిన ఉత్తర్వులో, పిటిషనరు సెక్షన్ 80-IA కింద తగ్గింపు పొందటానికి ఉప విభాగం (2) కింద ఇచ్చిన ఎంపికను ఉపయోగించలేదని నిర్ణయించినట్లు నమోదు చేశారు. అందువల్ల, పిటిషనర్కు ఆ అభ్యర్థనను పునఃపరిశీలన ప్రక్రియలో ప్రస్తావించడం సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు.

15. మరింత ముందుకు వెళ్లే ముందు, చట్టంలోని సెక్షన్ 80-IA యొక్క నియమాలను ఒకసారి పరిశీలించడం సమంజసమవుతుంది.

16. ఆ చట్టంలోని సెక్షన్ 80-IA, పరిశ్రమ సంస్థల నుండి వచ్చే లాభాలు మరియు ఆదాయాలపై తగ్గింపులు, అలాగే అవి మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి వ్యాపారాల్లో పాల్గొనే సంస్థలపై అన్వయించబడుతుంది. ఉపవిభాగం (1) ప్రస్తుతం ఉన్న విధంగా, మదింపుదారు యొక్క మొత్తం ఆదాయంలో ఉప శాఖ (4)లో పేర్కొన్న ఏదైనా వ్యాపారంలో ఒక యూనిట్ లేదా సంస్థ ద్వారా పొందిన లాభాలు మరియు ఆదాయాలు ఉంటే, ఆ వ్యాపారాన్ని "అర్హత పొందిన వ్యాపారం"గా పరిగణించి, చట్టంలోని సెక్షన్ 80-IA నిబంధనల ప్రకారం వాటికి లోబడి, మదింపుదారుయొక్క మొత్తం ఆదాయాన్ని గణించేటప్పుడు, ఆ వ్యాపారం నుండి పొందిన లాభాలు మరియు ఆదాయాలలో నూరుశాతం తగ్గింపును, వరుసగా పది మూల్యాంకన సంవత్సరాలపాటు మంజూరు చేయవలసి ఉంటుంది. ఉపవిభాగం (2) ప్రకారం, పిటిషనర్ ఈ 100% తగ్గింపును 15 సంవత్సరాలలో ఎటువంటి 10 అసెస్మెంట్ సంవత్సరాలు అయినా తమ ఎంపిక ప్రకారం అభ్యర్థించవచ్చు. ఆ 15 సంవత్సరాలు ఆ సంస్థ లేదా ఆ వ్యాపారం మౌలిక సదుపాయాన్ని అభివృద్ధి చేసి, ఆపరేషన్ ప్రారంభించిన సంవత్సరం నుంచి ప్రారంభమవుతాయి.

17. మనం ఇప్పటికే గమనించినట్లుగా, 3వ ప్రతివాదిసెక్షన్ 80-IA(2) ను పరిశీలించారు మరియు "పిటిషనర్ ఎంపికపై"అన్న పదబంధంపై ప్రాధాన్యం ఇచ్చారు. అనంతరం, పిటిషనర్ మదింపుదారు(అసెస్సీ)ఆ ఎంపికను ఉపయోగించకూడదని నిర్ణయించుకున్నట్లుగా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దానికి పిటిషనర్ ఈ విధంగా వివరణ ఇచ్చారు — అది ఒక నిజమైన పొరపాటు, దానివల్ల ఆదాయపు పన్ను రిటర్న్ లేదా అసెస్మెంట్ ప్రక్రియలో ఆ తగ్గింపును అభ్యర్థించలేదు.అయితే, పిటిషనర్ ఆ తగ్గింపును అభ్యర్థించేందుకు సవరిస్తూ రిటర్న్ దాఖలు చేయలేదు, అది కూడా ఒక వాస్తవం.

18. సెక్షన్ 264కి ముందు, మనంసెక్షన్ 80-IA గురించి చెప్పవచ్చు, అదిమౌలిక సదుపాయాల అభివృద్ధివంటి పనుల్లో పాల్గొంటున్న మదింపుదారుకు ప్రయోజనాలు కలిగించే ఉపకరణంగా ఉంది మరియు దానిని అంగీకరించవలసిన దృష్టితో అర్థం చేసుకోవాలి.

19. చట్టంలోని సెక్షన్ 264 యొక్క ఉప విభాగం (1) ప్రకారం, సెక్షన్ 263 వర్తించే ఉత్తర్వును మినహాయించి, తనకు లోబడి ఉన్న ఏదైనా అధికారి ఇచ్చిన ఉత్తర్వు విషయంలో, ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ లేదా చీఫ్ కమిషనర్ లేదా ప్రిన్సిపల్ కమిషనర్ లేదా కమిషనర్ స్వయంగా గానీ, లేదా మదింపుదారు నుండి తిరస్కరణ కోసం వచ్చిన అభ్యర్థనపై గానీ, చట్టం కింద జరిగిన ప్రక్రియలో ఇచ్చిన ఉత్తర్వుకు సంబంధించిన నమోదు పత్రాలను కోరవచ్చు. తదనంతరం, తగిన విచారణను స్వయంగా నిర్వహించవచ్చు లేదా మరియు చట్టంలోని నిబంధనలకు లోబడి, మదింపుదారుకి హానికరముకాని విధంగా తగిన ఉత్తర్వును ఇవ్వవచ్చు.

20. సెక్షన్ 264 యొక్క పరిధిని విశ్లేషించడానికి ముందు, సెక్షన్ 263ని సంక్షిప్తంగా ప్రస్తావించవచ్చు, అదిరేవెన్యూ కు అనుకూలంగా, పన్ను రుసుములపై హానికరమైన ఆదేశాలను పునఃపరిశీలించడానికి సంబంధించింది.

21. సెక్షన్ 263 ప్రకారం, ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ లేదా చీఫ్ కమిషనర్ లేదా ప్రిన్సిపల్ కమిషనర్ లేదా కమిషనర్

చట్టం క్రింద జరిగిన ఎలాంటి విచారణ రికార్డునైనా కోరవచ్చు మరియు పరిశీలించవచ్చు, మరియు ఆ ఆధారంగామదింపు అధికారి లేదా బదిలీ ధరల అధికారి,(పరిస్థితులకు అనుగుణంగా) ఇచ్చినఏదైనా ఆదేశం రేవెన్యూ యొక్క ప్రయోజనాలకు హానికరంగా ఉంటే, ఆయన మదింపుదారుకి విన్నపమిచ్చి మరియు ఆయన అవసరమని భావించిన విచారణ చేయించి, పరిస్థితులకు అనుగుణంగా ఆదేశం

ఇవ్వవచ్చు, అందులో అసెస్మెంట్ పెంచడం లేదా మార్చడం, లేదా అసెస్మెంట్ రద్దు చేసి కొత్త అసెస్మెంట్ కు ఆదేశించడం వంటి వాటి చేర్పు ఉంటుంది.

22. అందువల్ల, సెక్షన్ 263 మరియుసెక్షన్ 264 మధ్య ఒక ముఖ్యమైన వ్యత్యాసం ఉంది.సెక్షన్ 263 కింద అధికారాన్ని వినియోగించుకోడానికి, ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ లేదా చీఫ్ కమిషనర్ లేదా ప్రిన్సిపల్ కమిషనర్ లేదా కమిషనర్ మదింపు అధికారి లేదా బదిలీ ధరల అధికారి, ఇచ్చినఆదేశం రెవెన్యూ ప్రయోజనాలకు హానికరంగా ఉందని భావించి, ఆ ఆదేశం తప్పు అని ఆ అభిప్రాయానికి రావాలి. అప్పుడు, ఆయన మదింపు అధికారి లేదా బదిలీ ధరల అధికారి ముందు జరిగిన విచారణ రికార్డును కోరగలరు మరియు విచారణ చేయించి, సెక్షన్ 263 లోని ప్రమాణాల ప్రకారం ఆదేశాన్ని ఇవ్వగలరు.

23. అయితే, చట్టంలోని సెక్షన్ 264లో అటువంటి పరిమితి లేదు. ఆ సెక్షన్ ప్రకారం, ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ లేదా చీఫ్ కమిషనర్ లేదా ప్రిన్సిపల్ కమిషనర్ లేదా కమిషనర్, స్వప్రేరణతో గానీ లేదా మదిమ్పుదారు నుండి వచ్చిన పున పరిశీలన అభ్యర్థనపై గానీ, చట్టంలోని సెక్షన్ 263 వర్తించని ఉత్తర్వుతో సంబంధమున్న ఏదైనా ప్రక్రియకు సంబంధించిన నమోదును కోరవచ్చు. విచారణ చేసిన తర్వాత, ఆయన అనుకూలంగా భావించే విధంగా ఉత్తర్వును జారీ చేయవచ్చు. అయితే, ఆ ఉత్తర్వు మదింపుదారుకి హానికరం కాకూడదనే ఒక్క నియమం మాత్రమే ఉంది. కాబట్టి, మేము పైన గమనించినట్లుగా, సెక్షన్ 264 కింద అధికారాన్ని వినియోగించే సందర్భంలో ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ లేదా చీఫ్ కమిషనర్ లేదా ప్రిన్సిపల్ కమిషనర్ లేదా కమిషనర్ యొక్క అధికారాలపై ఎలాంటి పరిమితి లేదు. ఆ అధికారాలు అసెస్సింగ్ అధికారి జారీ చేసిన ఉత్తర్వుల చట్టబద్ధతను గానీ, మంజూరు చేయబడిన లేదా తిరస్కరించబడిన అభ్యర్దన గానీ, మదింపుదారు చేసిన లేదా చేయని అభ్యర్ధన గానీ మాత్రమే పరిమితం కావు.

24. బాంబే హైకోర్టు యొక్క డివిజన్ బెంచ్గీకే సెక్యూరిటీ సర్వీసెస్ (పి.) లిమిటెడ్. కేసులోప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ ట్యాక్స్ ఇచ్చిన ఆదేశాన్ని సవాల్ చేస్తూ మదింపుదారు యొక్క పిటిషన్ను పరిశీలించింది. ఆ సందర్భంలో, పిటిషనర్ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్కు ఆలస్యంగా చేసిన డిపాజిట్కు సంబంధించిన తగ్గింపును క్లెయిమ్ చేయడంలో విఫలమయ్యారు, అయితే ఆ డిపాజిట్ రిటర్న్ దాఖలు చేసే గడువు కన్నా ముందే చేయబడింది.

24.1. పునఃపరిశీలన దరఖాస్తులో, పిటిషనర్ తనవద్ద వచ్చిన ఖర్చుకు సంబంధించిన లాభాన్ని మంజూరు చేయాలని వాదించాడు. అయితే, ఆదాయ రిటర్న్ లో ఆ ఖర్చును క్లెయిమ్ చేయలేదని, అలాగే సవరించిన ఆదాయ రిటర్న్ ను కూడా దాఖలు చేయలేదని కారణంతో ప్రిన్సిపల్ కమిషనర్ ఆ అభ్యర్థనను తిరస్కరించారు. ఆ కేసులో కోర్టు పరిశీలించిన అంశం చాలా పరిమిత పరిధిలో ఉన్నదని గమనించిన బాంబే హైకోర్టు, అసలు ప్రశ్న ఏమిటంటే —చట్టంలోని సెక్షన్ 264 ప్రకారం ఉన్న పునఃపరిశీలన అధికారాన్ని వినియోగించి కమిషనర్, పిటిషనర్ చేసిన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని ఉపశమనం కల్పించగలదా లేదాఅన్నది ప్రశ్న.

24.2 గుజరాత్ హైకోర్టు యొక్క డివిజన్ బెంచ్**హైటెక్ అనలిటికల్ సర్వీసెస్ వర్సెస్ ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ ట్యాక్స్**మరియు ఇతరలు కు నిర్ణయాలను ఉటంకిస్తూ, బాంబే హైకోర్టు, ప్రిన్సిపల్ కమిషనరు సెక్షన్ 264 కింద పిటిషనర్ యొక్క అంగీకారాన్ని పరిగణనలోకి తీసుకోవడానికి అధికారాన్ని ఉపయోగించకుండా తిరస్కరించడంలో తప్పు చేశారని నిర్ణయించింది. అందువల్ల, ప్రిన్సిపల్ కమిషనర్ ఇచ్చిన ఆదేశం రద్దుచేయబడింది మరియు వ్యవహారం ప్రిన్సిపల్ కమిషనర్ దగ్గర తాజా పరిగణన కోసం తిరిగి పంపబడింది, మరియు చట్టం ప్రకారం మెరిట్ ఆధారంగానిర్ణయం తీసుకోవాలని ఆదేశమిచ్చింది.

25. శ్రీ ప్రసాద్, **గోయ్‌జ్ (ఇండియా) లిమిటెడ్** (పైన పేర్కొన్న 2) కేసులో సుప్రీం కోర్టు తీసుకున్న నిర్ణయాన్ని ఆధారంగా చేసుకున్నారు. ఆ కేసులో, ఆదాయ రిటర్న్ దాఖలు చేసిన తర్వాత, మదింపుదారు ఒక లేఖ ద్వారా మదింపు అధికారికి తగ్గింపు కోసం అభ్యర్థన చేసేందుకు ప్రయత్నించాడు. అయితే, మదింపు అధికారి, సవరించిన రిటర్న్‌ను దాఖలు చేయకుండా ఆదాయ రిటర్న్‌ను సవరించేందుకు చట్టంలో ఎటువంటి నిబంధనలులేకపోవడం వలన దానిని తిరస్కరించాడు. ఆ తరువాత మదింపుదారు ఆ నిర్ణయాన్ని కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ వద్ద అప్పీల్ చేసాడు, అందులో కమిషనర్ మదింపుదారికి అనుకూలంగా తీర్పు ఇచ్చారు. దానిపై రెవెన్యూ ఇన్‌కమ్ ట్యాక్స్ అప్పీల్లెట్ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసినప్పుడు, కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ (అపీల్స్) తీర్పు రద్దు చేయబడింది. చివరకు ఈ విషయంలో వ్యవహారం సుప్రీం కోర్టు వరకు వెళ్లింది. సుప్రీం కోర్టు గమనించినది ఏమిటంటే — ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు చట్టంలోని సెక్షన్ 254 కింద ఇచ్చినదని. అందువల్ల అది ట్రిబ్యునల్‌కు ఉన్న అధికారాన్ని, అంటే – న్యాయపరమైన అంశాన్ని మొదటిసారిగా పరిశీలించే అధికారం — గురించిఉంది. అయితే, ఆ న్యాయపరమైన అంశానికి ఆధారమైన వాస్తవాలు క్రింద ఉన్న అధికారుల ఉత్తర్వులలో కనిపించాలిని సుప్రీం కోర్టు, ట్రిబ్యునల్ తీర్పును

సమర్థించి, సివిల్ అప్పీల్‌ను నిరాకరిస్తూ, ఒక స్పష్టతనిచ్చింది – ఆ కేసులోని అంశం మదింపు అధికారికి ఉన్న అధికారాల పరిమితికి సంబంధించినది మాత్రమేనని, మరియు అది చట్టంలోని సెక్షన్ 254 ప్రకారం ఇన్‌కమ్ ట్యాక్స్ అప్పీల్లెట్ ట్రిబ్యునల్‌కు ఉన్న అధికారాలను ప్రభావితం చేయదని స్పష్టం చేసింది.

26. తగిన పరిశీలనలో, పైన పేర్కొన్న నిర్ణయాన్ని ప్రస్తుత కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులకు వర్తించలేమని మేము అభిప్రాయపడుతున్నాము, ఎందుకంటే వాస్తవాలు భిన్నంగా ఉన్నాయి. పైన చర్చించినట్లుగా, ప్రస్తుత కేసులో, సెక్షన్ 264 కింద ప్రధాన కమిషనర్ మొదలైన వారి అధికారం పై దృష్టిపెడుతున్నాము. మేము పైన చర్చించినట్లుగా, ఈ అధికారాన్ని ప్రధాన కమిషనర్ మొదలైన వారు ఉపయోగించడంలో ఎటువంటి పరిమితి లేదు

27. ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మరియు బాంబే హైకోర్టు యొక్క **గీకే సెక్యూరిటీ సర్వీసెస్ (పి.) లిమిటెడ్**. (పైన పేర్కొన్న1) నిర్ణయాన్నిఅనుసరించి, 8.03.2019 తేదీ జారీ చేసిన ఉత్తర్వును మేము రద్దు చేసి, పిటిషనర్ చట్టంలోని సెక్షన్ 264 ప్రకారం దాఖలు చేసిన పునఃసమీక్ష అభ్యర్థనను న్యాయపూర్వకంగా పరిశీలించేందుకు వ్యవహారాన్ని మూడవ ప్రతివాది వద్దకు తిరిగి పంపిస్తున్నాము. ఇరు పక్షాలకు సముచితంగా వాదనలు వినిపించే అవకాశాన్ని కల్పించిన తర్వాత అభ్యర్థనను పునఃపరిశీలించాలి.

28. ఈ ఉత్తర్వు కాపీని స్వీకరించిన తేదీ నుండి రెండు (02) నెలల వ్యవధిలో రిమాండ్ పై తాజా నిర్ణయం తీసుకోవాలి.

29. తదనుగుణంగా రిట్ పిటిషన్ అనుమతించబడింది. అయితే, ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఆదేశం లేదు.

30. ఫలితంగా, కొనసాగింపుగా, ఈ రిట్ పిటిషన్లో పెండింగ్లో ఉన్న వివిధ దరఖాస్తులు ఏవైనా ఉంటే, అవి మూసివేయబడ్డాయి.

---

గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఉజ్జల్ భుయాన్ గారు

---

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ N. తుకారాంజీ గారు

తేదీః 12.06.2023

గమనికః ఎల్. ఆర్. గుర్తించవలసిన కాపీ.

(బి/ఓ.) కెఎల్